సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 21 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 16



## కురవి వీరభద్రస్వామి సేవలో హీరో గోపీచంద్



2 లో

# మానుకోటకు మహర్దశ

ఎమ్మెల్యే మురళీ నాయక్ కృషితో ఔటర్ రింగురోడ్డు నిర్మాణం

రూ.125 కోట్లతో 10. 5 కి.మీ. రింగురోడ్డు నిర్మాణ ప్రతిపాదనలు

సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-మారనున్న మానుకోట రూపురేఖలు,

తీరనున్న ట్రాఫిక్ కష్టాలు



హర్షం వ్యక్తంచేస్తున్న నియోజకవర్గ ప్రజలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు

2 లో






## శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబవుతున్న

# కాళేశ్వరం

మూడు రాష్ట్రాల నుండి రానున్న భక్తులు

సౌకర్యాల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

మూడు రోజులపాటు కొనసాగనున్న కార్యక్రమాలు

కాళేశ్వరం ,ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య: శివరాత్రి మహోత్సవాలకు దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం ముస్తాబవుతుంది. మహా కుంభాభిషేక ఉత్సవాలు విజయవంతంగా పూర్తికాగా ఈనెల 25 నుండి 27 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, శివ కళ్యాణ మహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించనున్నారు ప్రతిసారి

మిగతా 2లో..



2 లో

పోడు చేసుకుంటున్న రైతులపై

## ఫారెస్ట్ అధికారుల దాడి

ఆజంనగర్ పోడు భూముల వద్ద ఉద్రిక్తత

గతంలో పోడుకు సహకరించిన అటవీ అధికారులు

## అనాథ బాలిక రచనకు అండగా ఉంటా

కాంగ్రెస్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి



4 లో



4 లో

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట నిఘా

మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్

## కురవి వీరభద్రస్వామి
# సేవలో హీరో గోపీచంద్

కురవి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: ప్రముఖ హీరో గోపీచంద్ కురవి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్ద ప్రసాదాలను అందజేశారు. అనంతరం శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను హీరో గోపిచంద్ కు ఆలయకార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ, ధర్మకర్త చిన్నం గణేష్ లు అందజేశారు.

## మానుకోటకు మహర్దశ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్( సూర్య ): మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ కృషితో ఔటర్ రింగురోడ్డు నిర్మాణం కానుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు తెలిపారు.125కోట్ల వ్యయంతో 10.05కి.మీ. రోడ్డును నిర్మాణం జరగనుంది తెలిపారు. దినదినాభివృద్ధి చెందుతున్న మానుకోట ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయని . నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ పనిచేస్తున్నారన్నారని హర్షం వ్యక్తంచేశారు. అందులో భాగంగా రింగురోడ్డు ఆవశ్యకతను వివరిస్తూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృషికి తీసుకెళ్లిన విషయం విదితమే అన్నారు. తెలంగాణలోనే వేగంగా వృద్ధిచెందుతూ ప్రముఖ వాణిజ్య, విద్యా, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న మానుకోటలో కొత్త రహదారుల నిర్మాణం పట్ల ఎమ్మెల్యే కృషిని ప్రజలు కొనియాడుతున్నారన్నాడు. గెలిచిన సంవత్సర కాలంలోనే 370కోట్ల నిధులతో మానుకోటను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ప్రజానాయకుడు మురళీ నాయక్ దే అని అన్నాడు. నిరంతరం రాష్ట్ర మంత్రులూ, ముఖ్యమంత్రిని కలుస్తూ మానుకోట అభివృద్ధికై కొట్లాడి అత్యదిక నిధులు తెస్తున్న మురళీ నాయక్ నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాల కల్పనలో ముందున్నాడన్నాడు. వచ్చే నాలుగేండ్ల పాటు నియోజకవర్గాన్ని తెలంగాణ ఐకాన్ గా మార్చే విజన్ తో ముందుకెళ్తున్న మురళీ నాయక్ కు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నాడు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు నేనున్నానంటూ భరోసా ఇస్తున్న మురళీ నాయక్ చరిత్రలో నిలిచిపోతాడన్నాడు. జరుగుతున్న అభివృద్ధిని చూస్తున్న జనం వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలను తూడ్చిపెట్టేస్తారని ఆకాంక్షించారు.

## పోడు చేసుకుంటున్న రైతులపై ఫారెస్ట్ అధికారుల దాడి

**ఆజంనగర్ పోడు భూముల వద్ద ఉద్రిక్తత**

**గతంలో పోడుకు సహకరించిన అటవీ అధికారులు**

**ఇప్పుడెలా అడ్డుకుంటున్నారని ప్రశ్నిస్తున్న రైతులు**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్: పోడు రైతులపై అటవీశాఖ అధికారులు దాడి చేయడం జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామంలో పోడు భూముల విషయంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గురువారంఅటవీ శాఖ అధికారులు డి.ఎఫ్.ఓ,నవీన్ రెడ్డి భూపాలపల్లి జిల్లాలోని అన్ని రేంజిల ఎఫ్ ఆర్ ఓ లు ,సిబ్బంది,పోలీసుల తో కలిసి పోడు జరిగిన ప్రాతం స్వాధీనం చేసుకోవాలనే ఉద్యేశం తో జేసిబి తో కందకం కొట్టడానికి పోడు ప్రాంతానికి వెళ్లగా అటవీ అధికారుల పై ,వాహనాలపై రైతులు దాడి చేస్తూ గొడవకు దిగారు. స్థానిక రైతులకు ఫారెస్ట్ అధికారుల మధ్య తోపులాట జరిగి పరిస్థితి తీవ్రంగా మారింది. గతంలో లక్షల రూపాయలు లంచం తీసుకుని పోడుకు సహకరించిన అధికారులేపోడు విషయం కాస్తా ఉన్నతాధికారులు దృష్టి కి వెళ్లగా సదరు అధికారిణి,సిబ్బంది తప్పించుకోవడానికి ఇప్పుడు అదే పొడును అడ్డుకుంటు అక్రమ కేసులు పెడుతూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం తో రైతులు తిరగబడి జేసిబి ని వెనక్కు పంపే ప్రయత్నంలో రెండు వర్గాల మధ్య వాగ్వాదం పెరిగి తోపులాటకు దారితీసింది. ఈ సంఘటనలో కొందరు రైతులు అటవీ సిబ్బంది గాయపడ్డారు.రైతులు తిరగబడడం తో వెనక్కి తగ్గిన ఫారెస్ట్ అధికారులు. దాడికి కారణమైన రైతులపై వివిద సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు అజాంనగర్ రేంజి అధికారిణి ఉషరాణి తెలిపారు. రైతులు అటవీ ని నరకొద్దని పోడు చేయకుండా అటవీశాఖ అధికారులకు సహకరించాలని లేదని పొడుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కేసులు నమోదు చేస్తామని అజాంనగర్ రేంజి అధికారిణి ఉషారాణి హెచ్చరించారు.

# శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబవుతున్న కాళేశ్వరం

మొదటి పేజీ తరువాయి..

ఈ ఉత్సవాలకు తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్గడ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఉపవాస దీక్షలు, జాగరణ, ఆలయంలో ప్రత్యేక అభిషేక, అర్చన పూజలు నిర్వహిస్తారు. ఇలా చేయడం వల్ల దోషాలు ,పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. అందుకే కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వార్లను కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా భక్తులు విశ్వసిస్తారు.



### కాళేశ్వర క్షేత్రం విశిష్టత..

త్రిలింగ క్షేత్రాలైన శ్రీశైలం దాక్షారామం,కాళేశ్వరం కూడా ఒక పుణ్య క్షేత్రమైనందున దీనికి ఎంతో చారిత్రక ప్రాధాన్యం తో పాటు స్కంద పురాణం లో కాళేశ్వరాలయం అత్యంత పురాతనమైనదిగా నిరూపితమైంది. కాశీలో మరణిస్తే ముక్తి.. కాళేశ్వరాలయాన్ని దర్శిస్తే ముక్తి లభిస్తుందని పౌరాణిక వ్యాఖ్యలతో ఈ క్షేత్రం ప్రాశస్త్యం తెలిసిపోతుంది. ఈ క్షేత్రంలో ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా ఒకే పానపట్టంపై రెండు శివలింగాల ఆకృతిలో జోడు లింగాలు ఉండడం ప్రత్యేకత. ఈ లింగాలలో ఒకటి కాలుడు (యముడు) ముక్తీశ్వరుడు (శివుడు) అని స్కంద పురాణాలు చెబుతున్నాయి. ముక్తీశ్వరుని లింగానికి రెండు నాసిక రంధ్రాలు ఉంటాయి. అందులో ఎన్ని బిందెల నీళ్లు పోసినా బయటకు కనబడవు. ఆ నీరు గోదావరిలో కలుస్తుందని పురాణాల్లో వివరించినట్లు తెలుపుతున్నారు. ఆలయానికి నాలుగు దిక్కులలో నాలుగు నంది విగ్రహాలు నాలుగు ధ్వజస్తంభాలు నాలుగు గోపురాలు ఉండడం కాళేశ్వర క్షేత్రంవిశేషం. ఈ క్షేత్రంలో విజయ గణపతి,శుభానంద్ దేవి, శ్రీ మహా సరస్వతి అమ్మవారి ఆలయం తో పాటు సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలు ఉన్నాయి. కాళేశ్వరం గోదావరి పరివాహక ప్రాంతం కావడంతో మహారాష్ట్ర నుంచి ప్రవహిస్తున్న ప్రాణహిత, బాసర,ధర్మపురి నుండి గోదావరి, అంతర్వాహిని సరస్వతి నదుల కలయికనే త్రివేణి సంగమంగా పిలువబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ మూడు నదులకు పుష్కర కాలంలో మూడుసార్లు పుష్కరాలు నిర్వహించడం మరో విశేషం. మే నెలలో సరస్వతి పుష్కరా లను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించనున్నది.

# సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్ (సూర్య ): రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యంపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందుకనుగుణంగా సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు విద్యార్డులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్ లు, ఎం.పి.డి.ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని సంక్షేమ వసతి గృహాలను రానున్న మూడు రోజులు హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ ల సమన్వయంతో విస్తృతంగా సందర్శించి రోజు వారీ నివేదికలను అందజేయాలి.ఇందులో భాగంగా హాస్టళ్ళలో విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించి వండే భోజనం శుచిగా శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్దుల మెరుగైన భోధనకు చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఖచ్చితమైన మెనూ పాటించాలని, నిత్యావసరాల సరుకుల యొక్క నాణ్యతలను పరీక్షించాలని అన్నారు పారిశుధ్య సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో సాంక్షన్ అయి ఉన్న పనులను ఏజెన్సీ వారితో మాట్లాడి పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.రానున్న పదవ తరగతి పరీక్షల దృష్ట్యా సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు





100% హాజరు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్టులలో వెనుకబడి ఉంటే వారిని గుర్తించి నిపుణులతో ప్రత్యేక శ్రద్ధతో చదువు చెప్పించాలన్నారు.జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళలో చదివే విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత సాధించే విధంగా అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు రాత్రి వేళల్లో బస చేసి విద్యార్థుల యొక్క సమస్యలను ప్రత్యేకంగా విని, వారితో మాట్లాడి వారి ఆరోగ్యంపై వివరాలను కనుగొని ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు.అదేవిధంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు సంక్షేమ హాస్టల్లో మండల స్థాయి సమావేశాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఆదరపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్స్ కు సరఫరా చేసే నిత్యవసర సరుకుల ఏజెన్సీ వారితో మాట్లాడి నాణ్యమైన సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు కచ్చితంగా హాస్టల్లో ఉండి విద్యార్థులను ఉదయం 5 గంటలకు మేల్కొల్పి చదివే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమావేశంలో సంక్షేమ హాస్టళ్ళ స్పెషల్ అధికారులు జడ్పీ సీఈవో పురుషోత్తం డిఆర్డిఓ మధుసూదన రాజు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, ఏ డి సర్వే లాండ్స్ అధికారి నరసింహమూర్తి డి హెచ్ ఓ మరియన్న, డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశిరాం, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, బీసీ డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, డిఎం సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, మండలాల హాస్టళ్ళ స్పెషల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవో లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా గడబోయిన శ్రీకాంత్




ఏటూరునాగారం. ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం మండల కేంద్రంలో గురువారం రోజున తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పత్తిపాక రాము వర్మ ఆధ్వర్యంలో ఏటూర్ నాగారం మండలము రామ్ నగర్ గ్రామానికి చెందిన గడబోయిన శ్రీకాంత్ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షుడు వంగపండ్ల రవి యాదవ్ ప్రధాన కార్యదర్శి అల్లంల చంటి యాదవ్ కోశాధికారి గార నరేందర్ ప్రచార కార్యధార్మి వడకపురం సారయ్య గౌరవ సలహాదారుడిగా తీగల సమ్మయ్య కమిటీ సభ్యులు అంతటి నాగరాజు, ఏనుగుల మహేష్, శ్రీరాం రమేష్ తదితరులు పాల్గొన్నారు నాపై నమ్మకంతో బీసీ సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాలికలు ధైర్య సాహసాలను చాటాలి

### నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ అన్వేష్





హనుమకొండ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: సాహస కార్యకలాపాల ( అడ్వెంచర్ యాక్టివిటీస్)లో బాలికలు పాల్గొని తమ ధైర్య సాహసాలను చాటాలని నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ అన్వేష్ అన్నారు. గురువారం ఫోర్ట్ వరంగల్ లోని ఏకశిలా పార్కులో హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 22వ తేదీ వరకు నిర్వహిస్తున్న అడ్వెంచర్ యాక్టివిటీస్ లో కేజీబీవీ పాఠశాలలకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్వెంచర్ యాక్టివిటీస్ లో పాల్గొంటున్న బాలికలను ఉద్దేశించి నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ అన్వేష్ మాట్లాడుతూ సాహస కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా ధైర్యం కలుగు తుందన్నారు. విద్యార్థినులలో అడ్వెంచర్ యాక్టివిటీస్ లో పాల్గొనే విధంగా స్ఫూర్తిదాయకమైన అంశాలను ఈ సందర్భంగా ఉదహరించారు. అడ్వెంచర్ యాక్టివిటీస్ లో భాగంగా నిర్వహిస్తున్న ఐదు సాహస కార్యకలాపాలలో కేజీబీవీ హసన్పర్తి, కమలాపూర్ పాఠశాలలకు చెందిన 78 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# వేసవిలో త్రాగునీటి సరఫరా

# ఇబ్బందులు రాకుండా చర్యలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు రూరల్, ఫిబ్రవరి 20 ( మేజర్ న్యూస్ సూర్య) : జిల్లాలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశము మందిరం లో జిల్లా వ్యాప్తంగా రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలం వారిగా మండలం లో ఎన్ని పైప్ లైన్ లు ఉన్నాయి, పని చేస్తున్నాయా, ఏమైనా సమస్యలున్నయా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో రానున్న వేసవి కాలాన్ని ద్రుష్టి లో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణను రూపొందించా లన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని, మండలంలలో ఉండే పైపు లైన్లు , బోర్లు పని తీరును పరిశీలించి ఎక్కడైనా పైప్ లైన్ లు లీకేజీ ఉంటె వాటికీ మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల స్థితిగతులను పర్యవేక్షించేందుకు స్థానిక అధికారులను బాధ్యతగల వ్యక్తులుగా నియమించాలని,వేసవి కాలంలో నీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్య ఏర్పడకుండా చూడాలని అన్నారు.గత ఏడాది జిల్లాలో ఎక్కడెక్కడ నీటి సమస్య తలెత్తయో ఆ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఏడాది వేసవి సీజన్ ముగిసేంత వరకు ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. బోరుబావుల మరమ్మతులు చేపట్టే మెకానిక్ కు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోరు చెడిపోయిందన్న సమాచారం అందిన వెంటనే గంటల వ్యవధిలోపు మరమ్మతులు పూర్తి చేయించి దాహార్తి సమస్య ఏర్పడకుండా సత్వరమే పనులు జరిపించాలన్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే పక్క జీ.పీకి చెందిన ట్యాంకర్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డబ్లూఎస్ ఎస్.ఈ. మల్లేశం, ఈ ఈ సుభాష్, డి పి ఓ దేవ్ రాజ్, ఆర్ డబ్లూఎస్ డి ఇ లు, ఎంపీడీవోలు, ఏం పి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి




### విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వాల భవిష్యత్తు

గణపురం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య: కష్టపడి చదివి పదవ తరగతి లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలనివిద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పే బ్యాక్ సొసైటీ నినాదంసందర్భంగా విద్యార్థులకు ప్యాడ్ లను గురువారం పంపిణీ చేశారు. ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు ఇతర సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలని అందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని ఈ సందర్భంగా సూచించారు. పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసెందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్లస్వామి బీసీ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ దూడపాక దుర్గయ్య ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ ఇంజపెల్లి రవికుమార్ బొల్లి రమేష్ ఉపాధ్యాయులు ఇన్చార్జి ప్రిన్సిపాల్ భరత్ కుమార్ శ్రీనివాస్ రాంబాబు షకీరా బేగం సరిత కుమారస్వామి సదానందం ముస్తాక్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట నిఘా



### మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్

కాళేశ్వరం ఫిబ్రవరి 20 ( మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవ పూర్ మండలంలోని బొమ్మాపూర్, ఎల్కేశ్వరం, అన్నారం, కాళేశ్వరం, పలుగుల,పూసుకు పల్లి, ముద్దుల పల్లి లలో ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24/7 ఇసుక కోసం ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ సేవల ద్వారా ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా ఇసుక లభించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. రీచ్లలో ఇసుక తీయు కార్యకలాపాలను సమీక్షించడంతో పాటు, ప్రతి రోజు ఎన్ని టన్నుల ఇసుక తీస్తున్నారని, రవాణా జరుగుతుందని టీఎస్ ఎండిసి, మైనింగ్ అధికారు లను అడిగి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 24/7 ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఇసుక కొరత లేకుండా బుకింగ్ చేయడానికి అవకాశం కల్పించామని తెలిపారు. ఆయా ఏరియాల్లో ఇసుక స్టాకు, గోదావరిలో ఇసుక తీయు విధానాన్ని పరిశీలించారు. స్టాకు పాయింట్, రీచ్ లకు వచ్చు వాహనాలు,లోడింగ్ తో వెళ్ళు మార్గాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయడానికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్, సోలార్ యూనిట్లు ఏర్పాటు ద్వారా విద్యుత్తు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. రోజు వారీ ఎంత ఇసుక రవాణా జరుగుతుందనే వివరాలు అడిగి తెలుసుకున్న కార్యదర్శి 8 నుండి 10 వేల మెట్రిక్ టన్నులకు పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహనాలు నిలుపుదల చేయడం వల్ల రైతులకు, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని రవాణాను నియంత్రణ చేసేందుకు ఇసుక స్టాక్ ఏర్పాటుకు అలాగే వాహనాలు నిపుదలకు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇసుక కొరత రాకుండా రాష్ట్రవ్యాప్తంగా నూతన ఇసుక రీచ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇసుక కొరత రాకుండా స్టాక్ నిల్వలు పెంచి ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గోదావరి నుండి ఇసుక తీయటానికి యంత్రాలను పెంచాలని ఆయన సూచించారు. ఇసుక రవాణాకు నిర్దేశించిన అదనంగా 3 గంటలు కేటాయిస్తామని నిర్దేశించిన లక్ష్యం మేర ఇసుక రవాణ చేయాలని ఆయన ఆదేశించారు. నిర్దేశించిన స్టాకు ప్రకారం ఇసుక తరలించేందుకు వాహనాలుకు అనుమతి ఇవ్వాలని తెలిపారు. కాంట్రాక్టురుకు కమిషన్ చెల్లింపు లు క్రమం తప్పకుండా చెల్లిస్తామని ఇసుక తీయుటకు అదనపు యంత్రాలు ఏర్పాటు చేయాలని, ఇసుక నిల్వలు పెంచాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. లారీలు కాంటా వేసేందుకు అదనపు వేయింగ్ మిషన్ ఏర్పాటు చేయాల్సి ఉన్నదని, ప్రత్యామ్నయంగా ప్రయివేటు వేయింగ్ మిషన్ ను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇసుక రవాణా, లభ్యతపై కఠినమైన నిఘాతో అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. వాహనాలు రద్దీ నియంత్రణకు, నిలిపి ఉంచకుండా వాహనాలు నియంత్రణ చేసేందుకు ఆన్లైన్ బుకింగ్ ప్రకారం.క్రమపద్ధతిలో వాహనాలు రీచ్ కు వచ్చే విధముగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెకింగ్ పాయింట్ ఏర్పాటు ద్వారా నిశిత పరిశీలన జరుగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజి ఎంఐడిసి విసి అండ్ ఎండి సుశీల్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, టీఎస్ఎం ఐడిసి పిఓ రంగారెడ్డి, మైనింగ్ ఎడి జయరాజు, తహసీల్దార్ ప్రహ్లాద రాథోడ్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### ప్రతి శుక్రవారం అధికారులందరూ రెసిడెన్షియల్ పాఠశాలలు,

## వసతి గృహాలను సందర్శించి, తనిఖీలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులందరూ రోజూ వారి శాఖ పరమైన కార్యకలాపాలతో పాటు ప్రతి శుక్రవారం రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి, ఆయా రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల పరిశుభ్రత ప్రమాణాలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థుల శ్రేయస్సు, ఆహార భద్రత, తదితరాల వంటి వాటిని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకు ముందు ఎలాగైతే ప్రతి బుధవారం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించారో అదే విధంగా ఇప్పుడు కూడా జిల్లా యంత్రాంగమంతా రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల పర్యవేక్షణలో భాగస్వాములై విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించడం తో పాటు ఉన్నత ప్రమాణల తో కూడిన విద్య అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు







### అనాధ బాలిక రచనకు అండగా ఉంటా

### కాంగ్రెస్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి, ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రానికి చెందిన దుబ్బరి రచన తల్లి దండ్రులు అనారోగ్యానికి గురై తండ్రి రాజు గత మూడు సంవత్సరాల క్రితం మృతి చెందగా తల్లి రేణుక బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు దీనితో తల్లిదండ్రులను కోల్పోయి అనాధ అయిన రచన దీనగాథను పత్రికల ద్వారా తెలుసుకున్న మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి గురువారం రేణుక భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు చిన్నారి రచన తన తల్లి రేణుక మృతదేహంపై పడి విలపిస్తున్న తీరును చూసి ఆయన చలించి పోయారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారిన రచన సంరక్షణ బాధ్యతలను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల సహాయ సహకారాలతో తాను తీసుకుంటున్నట్లు తెలిపార ఇలాంటి పరిస్థితి మరెవరికి రాకూడదని బాధపడ్డారు ఆయన వెంట మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మాజీ ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ రమేష్,గుగులోత్ విజయ్ నాయక్,గారే బిక్షపతి, ఎండి రఫీ, ఎస్కే రఫీ, మచ్చ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలి



**మాదక ద్రవల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**గంజాయి రవాణా పై ఎప్పటికప్పుడు నిఘా**

**ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి20,మేజర్ న్యూస్ (సూర్య ): జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి లోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మాచారీ లతో కలిసి సంబంధింత అధికారులతో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ (ఎన్కార్డ్)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు పోలీసశాఖ కృషి చేస్తోందని, వాటికి ఇతర శాఖలన్నీ సహకారం అందించాలన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టే దిశగా దృష్టి సారించాలని, గంజాయి ఒక సామాజిక దురాచారంగా తయారైంద న్నారు.దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, ర్యాలీలు,సమావేశాలు నిర్వహించాలని అన్నారు. సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు, వీటిపై అవగాహనా కల్పించేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని, పాఠశాల విద్యార్థులకు ప్రార్థన సమయాలలో పలు సందేశాలతో అవగాహన కల్పించాలని,వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతీ పట్టణ మండల,గ్రామ స్థాయిలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం కలిసి మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.



**గంజాయి రవాణా పై ఎప్పటికప్పుడు నిఘా**

**- ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్**

ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి గంజాయి వివిధ మార్గాల ద్వారా రవాణాలో ఉందని, వాటిపై పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు నిఘా పెట్టి నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు



తీసుకుంటున్నామని, దీనికి ఇతర శాఖలనుండి కూడా సహకారం అందించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా మరియు ఉత్పత్తి చేయడం చట్టవ్యతిరేకమైన చర్య అని, జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఈ మాదకద్రవ్యాల సరఫరా ఎక్కువగా ఉన్నదని అటువంటి ప్రాంతాల్లో పోలీసు శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని, ఇట్టి చర్యలకు పాల్పడిన వారు కఠినంగా శిక్షించ బడుతారని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా యువతీ, యువకులు ఈ మాదకద్రవ్యాల బానిసై తమ ఉన్నత భవిష్యత్తును నాశనం చేసుకోరాదని కోరారు. అదే విధంగా గంజాయికి బానిసైన వారి కోసం మెడికల్ విభాగం ఆధ్వర్యంలో డీఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వినయోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతీ పాఠశాలలో,కాలేజీల్లో మాదక ద్రవ్యాలపై యువతకు అవగాహన పరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవో లు కృష్ణవేణి, గణేష్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు డీఎంహెచ్వో డాక్టర్ మురళీధర్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, జిల్లా టి.బి. కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకట్రాములు, ట్రైబల్ వేల్ఫేర్ డి.డి దేశీరాం, డి.ఐ.ఈ.ఓ మాదార్ ,బి.సి డెవెలప్మెంట్ అధికారి నరసింహస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ లీల, విద్యాశాఖ అధికారి శ్రీరాములు సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి20, మేజర్ న్యూస్ (సూర్య ): రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి ఏర్పకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి ఎంపీఓ, ఎం.పి.డి.ఓ లు మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవిలో నీటి ఎద్దడి నెలకొన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందుకుగాను సమస్యాత్మక ప్రాంతాల్లో పైప్ లైన్లు మరమ్మత్తులు చేయించి నీటి ఎద్దడిని నివారించాలన్నారు. వేసవి కాలంలో నీటి సరఫరాలో సమస్యలు ఎక్కడ





ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టి ఎక్కడ కూడా త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో అధికారులు సమన్వయంతో పనిచేసి రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా నీటి పంపులు, మోటర్లు, వాల్స్ లు పైపులకు సంబంధించి మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలను నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ పురుషోత్తం, డి.పి.ఓ హరిప్రసాద్, మిషన్ భగీరథ ఈ.ఈ కృష్ణారెడ్డి, ఎం.పి.ఓ, ఎం.పి.డి.ఓ లు, వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకంలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



హనుమకొండ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశించిన వివిధ పనులను గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఇప్పటి వరకు చేపట్టిన పనులు, వాటి పురోగతి, రానున్న మార్చినాటికి సంబంధించి ఉపాధి పనుల గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం నిర్దేశిత పనులను పూర్తి చేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. మొక్కలు పెంపకానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీలో వ్యవసాయ అనుబంధ పనులకు సంబంధించినవి పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు, ఉపాధి కూలీలకు పని దినాల సంఖ్యను పూర్తిస్థాయిలో కల్పించడం, నిర్దేశిత లక్ష్యాన్ని మార్చి నాటికి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చూసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ పనులు పూర్తి చేయడంపై దృష్టి సాధించాలని తెలిపారు. డీఆర్డీవో మేన శ్రీను మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పని దినాల సంఖ్య నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు రెండు లక్షల యాభైనాలుగు వేలుగా నిర్దేశిత లక్ష్యంగా ఉందని తెలిపారు. మిగతా నిర్దేశిత లక్ష్యాన్ని మార్చినాటికి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. ప్రత్యేక ప్రణాళికతో వంద శాతం పనులను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డీఈ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో లు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్భంగా కోట గుళ్ళలో శ్రీరామ భజన మండలి భజనలు

గణపురం రూరల్, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 26 బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా శివ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గణపురం మండల కేంద్రానికి చెందిన శ్రీరామ భజన మండలి సభ్యులు భజనలు నిర్వహించనున్నారు. బుధవారం అర్ధరాత్రి లింగోద్భవ సమయం అభిషేకం అనంతరం శ్రీరామ భజన మండలి సభ్యులు ఆలయ ప్రాంగణంలో భజనలు చేయనున్నారు. భజన కార్యక్రమం నిర్వహించే శ్రీరామ భజన మండలి సభ్యులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆహ్వానం పలికింది.

## సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలను కంటికి రెప్పలా

# సాయిబాబా దేవాలయం

**40 మందిని సర్జరీకి పంపిన**

**దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్**

**సాయిబాబా కమిటీ సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరం**

**చిటమట రఘు గౌరవ సలహా దారులు**







ఏటూరునాగారం. ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు గురువారం రోజున సాయిబాబా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో శంకర కంటి వైద్యశాల హైదరాబాద్ మరియు రాహుల్ ఐ గేర్ సహకారంతో 120మంది కంటి పరీక్షలు చేసుకోగ 40 మంది సర్జరీ నిమిత్తం హైదరాబాద్ కు ప్రత్యేక వాహనం లో పంపించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో మూడు విడుతలు గా కంటి పరీక్షలు నిర్వహించి 120 మందిని సర్జరీ చేయించడం జరిగింది. ప్రస్తుతం 40 మందికి హైదరాబాదులోని శంకర ఐ హాస్పిటల్ కి ప్రత్యేక వాహనంలో పంపించడం జరిగిందని, సబ్ డివిజన్ పరిధిలో ప్రజలు కంటి సమస్యలతో ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతోనే ప్రతినెల సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో శంకర ఐ హాస్పిటల్ రాహుల్ ఐ గేర్ సహకారంతో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రతినెల ఒకరోజు కంటి పరీక్ష నిర్వహించి సర్జరీ ప్రజలు ఏ ఒక్కరు కూడా ఒక్క రూపాయి చెల్లించకూడదని ఉచితంగానే సర్జరీకి చేపిస్తూ కంటి పరీక్షలు హాజరైన ప్రతి ఒక్కరి కూడా భోజన వసతిని కూడా కల్పిస్తున్నామని వారు అన్నారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవ సలహాదారులు చిటమర రఘు మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కంటి పరీక్షలు నిర్వహించి సర్జరీ చేపించడం వారందరికీ వెలుగు నింపిన వారయ్యారని, కమిటీ యొక్క సేవలు కూడా గొప్పగా గా ఉన్నాయని మహిళలు కూడా చేయూతని కల్పిస్తూ మగ్గం బ్యూటిషన్ కోర్స్ కూడా పూర్తి చేసి వారికి ఒక ఆధారం చూపించారని ఈ సందర్భంగా కమిటీ వారిని అభినందించారు. కంటి పరీక్షకు వచ్చిన వారందరికీ జ చందర్ రావు ప్రసాదాన్ని కూడా అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వెంకట్రావు, కార్యదర్శి బచ్చు సతీష్ దేవాలయం అర్చకులు భానుప్రకాష్ శర్మ , అటిక సతీష్ కడివెండి సుగుణ,పెండ్యాల కళ్యాణి, గ్రామ పెద్దలు గుడ్ల దేవేందర్ వావిలాల నర్సింగరావు, ఖలీల్ ఖాన్,శంకర ఐ హాస్పిటల్ హైదరాబాద్ బృందం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.







## మెట్టుగుట్ట బ్రహ్మోత్సవాలకు రావాలని

# కుడా చైర్మన్ కు ఆహ్వానం

కాజీపేట ,ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: మడికొండ మెట్టుగుట్ట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి , శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వార్ల క్షేత్రంలో ఈనెల 24 నుండి మార్చి 4వ తేది వరకు జరగనున్న మహా శివరాత్రి – బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్ గురువారం వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని కలిసి దేవస్థానం తరపున ఆహ్వానించారు



# నిజ నిర్ధారణకు ఎంక్వాయిరీ కమిటీ




**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**అసిస్టెంట్ లేబర్ అధికారి పై అవినీతి**

**ఆరోపణల నిర్దారణ కు కమిటి ఏర్పాటు**

నర్సంపేట, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట అసిస్టెంట్ లేబర్ అధికారి పై ఫిర్యాదు నేపథ్యం లో ఎంక్వైరీ కోసం కమిటి ఏర్పాటు చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఈ సందర్భం గా కలెక్టరేట్ లోని జరిగిన సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నర్సంపేట అసిస్టెంట్ లేబర్ అధికారి మహిముద్దీన్ అవినీతి పాల్పడ్డాడని ఆరోపిస్తూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘానికి చెందిన సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి నిజాలను నిగ్గు తేల్చడానికి నియమించినట్లు తెలిపారు. 10 రోజుల్లో విచారణ నిర్వహించి నివేదిక అందజేయాలని కమిటీని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్, వివిద కార్మిక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు
# పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి





### మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు పరీక్షలు నిర్వహణ

### 17 పరీక్ష కేంద్రాలలో 8945 మంది పరీక్షలకు హాజరు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ముల పరీక్షలకు పక్కా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సమన్వయ సమావేశానికి ఏసిపి పండారి నితిన్ చేతన్ ఇంటర్మీడియట్ పరీక్షల నోడల్ అధికారి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల వార్షిక పరీక్షలు 2025 మార్చి 5వ తేదీ నుండి మార్చి25వ తేదీ వరకు 17 కేంద్రాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షలు రాసేందుకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 4251మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 4694 మంది మొత్తంగా 8945 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, మూడు పరీక్ష కేంద్రాలు స్టేషన్ఘన్పూర్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 5 పరీక్ష కేంద్రాలు నర్మెట్ట, దేవరుప్పుల, జాఫర్గడ్, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు విద్యార్థులు ఉదయం 8గంటల వరకే చేరుకోవాలని తెలిపారు. సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపు లో అత్యంత భద్రత తీసుకోవాలన్నారు.విద్యార్థులు సమయానుకూలంగా పరీక్ష కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా కు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో, త్రాగునీరు శానిటేషన్ సౌకర్యాలు అన్ని పరీక్ష కేంద్రాలలో వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రశ్నాపత్రాల కవరు సీలు తీయటం, జవాబు పత్రాలను కవరులో ఉంచి శీలు వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. చీఫ్ సూపర్డెంట్ కి తప్ప మిగతా వారికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలని ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సంబంధిత అధికారి చే జారీ చేయబడిన ఐడి కార్డులు ఉంటేనే తప్ప ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే టెలి మానస్ ను సంప్రదించాలన్నారు. ఆన్లైన్ సౌకర్యం కల్పించి టోల్ ఫ్రీ నెంబర్ 14416 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలెక్టరేట్లో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు నిరంతరంగా పనిచేస్తుందని విద్యార్థులు వినియోగించు కోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి దినేష్ రెడ్డి, జిల్లా వైద్య అధికారి మల్లికార్జునరావు, విద్యాశాఖ అధికారి రమేష్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### వరంగల్ హనుమకొండ ప్రాంతాలలో స్మార్ట్ సిటీ పనుల పరిశీలన

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం వరంగల్ హన్మకొండ ప్రాంతాల్లో కొనసాగుతున్న స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా





వరంగల్ పరిధి సుందరయ్య నగర్ లో సి సి రోడ్ డ్రైన్, 18 వ డివిజన్ పరిధి క్రిస్టియన్ కాలనీ లో గల కమ్యూనిటీ హాల్ చింతల్ లో సి సి రోడ్ డ్రైన్, 33 వ డివిజన్ శాంతి నగర్ లో కొనసాగుతున్న స్మశాన వాటిక అభివృద్ధి పనులతో పాటు హన్మకొండ పరిధి హసన్ పర్తి భీమారం లో సి సి రోడ్ డ్రైన్ పనులను కమిషనర్ కొలతల ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈ ఈ లు శ్రీనివాస్, సంతోష్ బాబు ,డిఈలు రవి కిరణ్ ,రాజ్ కుమార్ , ఏఈలు మోజామిల్ సతీష్ ,స్మార్ట్ సిటీ పిఎంసి భాస్కర్ రెడ్డి, శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు

## మండలంలో యూరియా కు ఎలాంటి కొరత లేదు

### తొర్రూర్ మండల ఏవో భాస్కర్



తొర్రూర్ ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలో యూరియాకు ఎలాంటి కొరత లేదని తొర్రూరు ఏవో భాస్కర్ అన్నారు. తొర్రూరు మండల పరిధిలో యాసంగి 16,500 వరి సాగు చేయడం జరిగిందని, మక్క సాగు 2500 ఎకరాలు, సాగులో ఉందని ఆయన తెలిపారు. దాదాపు యూరియా మండలంలో 2800 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటికే 3200 మెట్రిక్ టన్నుల యూరియాను దిగుమతి చేయడం జరిగిందని, గురువారం 40 టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని, శుక్రవారం 80 టన్నుల యూరియాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలో ఉన్న వ్యవసాయ రైతులు యూరియా కోసం ఎలాంటి ఇబ్బందులు పడనవసరం లేదని, ఆయన తెలిపారు. ఎవరైనా ఫెర్టిలైజర్ షాపుల యజమానులు కృత్రిమ, యూరియా కొరతను సృష్టించినట్లయితే రైతులు తన దృష్టికి తీసుకురావాలని, ఆయన కోరారు. ఫెర్టిలైజర్ షాప్ నిర్వాహకులు యూరియా కొరత సృష్టించినట్లు తన దృష్టికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంపాక్స్ పెన్నుల బహుకరణ



గణపురం రూరల్, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వీరనేని రామ్ చరణ్ జ్ఞాపకార్థం గురువారం కంపాస్ బాక్సులు పెన్నులను 70 మంది 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వీర నేని రణధీర్, వొద్దుల గణేష్, మొలుగురి సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార కుటుంబానికి ఆర్థిక సహాయం

### నిత్యావసర వస్తువులు అందజేసిన పూర్ణచారి



పరకాల, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: స్వర్ణకార సంఘ సభ్యుడైనటువంటి చిట్టి మల్ల వెంకన్న కుమారుడు గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చందారు. వెంకన్న కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేని కారణంగా అతడికి సహాయం చేయాలన్న ఉద్దేశంతో బిజెపి ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు, బెజ్జంకి పూర్ణ చారి, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల కోటేశ్వర్, మాజీ అధ్యక్షుడు గుగ్గిళ్ళ రాజు, స్వర్ణకార సభ్యులు, పొడిశెట్టి రామన్న, శివారపు రాజు, కందుకూరు శ్రవణ్, మోహన్, సతీష్, విజయ్, సతీష్, సూర్య ప్రకాష్, సిద్దు లు వారి వద్దకు వెళ్లి వారికి బియ్యము, సరుకులు, స్వర్ణకార సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేశారు.

# స్త్రీ నిధి రికవరీ వేగవంతం చేయాలి





### సిబ్బంది పనితీరు మెరుగు పర్చుకోవాలి

### స్త్రీనిధి రికవరీ లో నిర్దేశించుకున్న లక్ష్యాలు నెరవేర్చాలి

### రికవరిలో జాప్యం సరికాదు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 20 ,మేజర్ న్యూస్ సూర్య: శ్రీనిధి రికవరీ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ మీటింగ్ హాల్లో గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఆధ్వర్యంలో స్త్రీనిధి, మహిళా శక్తి, ఇందిరమ్మ క్యాంటిన్, బ్యాంక్ లింకేజి తదితర అంశాలపై అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.ముందుగా స్త్రీనిధి కార్యకలాపాలపై సమీక్షిస్తూ రికవరీ లక్ష్యాల పై అశ్రద్ధ వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డిపిమ్, ఎపిఎమ్, సిసి లతో కలెక్టర్ సమీక్షిస్తూ కాలయాపన తగదన్నారు.రికవరీలపై పట్టు సాధించాలని నిరంతరం సమీక్షిస్తూ కఠిన చర్యలు తీసుకుంటేనే తప్ప సాధ్యం కాదని తెలిపారు. అధికారులు క్షేత్ర



స్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రగతి సాధించా లన్నారు. మహిళా శక్తి పథకం ఎంపిక, ప్రగతి పై కలెక్టర్ సమీక్షిస్తూ పథకం విస్తృత పరచాలని లబ్ధిదారులు ఎంపిక వేగవంతం గా ఉండాలని, మార్చి నెలాఖరు లోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు.ఇంటి నిర్మాణం కొరకు చేపడుతున్న ఇటుకల తయారీ యూనిట్ పై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, ఇటుకల తయారీ యూనిట్ ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవాలని పేర్కొన్నారు.ఈ పథకానికి లబ్ధిదారుల ను త్వరితగతిన గుర్తించి ఎంపిక చేయాలన్నారు. యూనిట్ పై పూర్తి అవగాహన వచ్చిన తర్వాతనే బ్రిక్ యూనిట్ మంజూరు చేయాలన్నారు.ఇందిరా మహిళా క్యాంటీన్ లలో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మండలా నికి ఒక మహిళా క్యాంటిన్ తప్పని సరిగా ఏర్పాటు చేయించాలన్నారు. సోలార్ యూనిట్లు రఘునాథపల్లి లో, పాలకుర్తి లలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంక్ లింకేజి లో లక్ష్యాలు సాధించాలన్నారు. వెనుక బడిన మండలాలపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, ఉపాధి హామీ పథకం అదనపు పిడి చంద్రశేఖర్, డిపిఎంలు ఏపిఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాల నియంత్రణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్ , ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దీనిపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.కలెక్టరేట్లోని తన చాంబర్లో గురువారం అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవిందర్ లతో కలిసి మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలోని 16 పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు రచించాలని, అవగాహన, చైతన్యం కల్పించడం వల్ల సమాజంలో మార్పును తీసుకు రావచ్చునని అన్నారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల్లో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి, ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదయ్యాయనే వివరాలను పోలీసు, ఎక్సైజ్, టిజిన్ న్యాబ్, అటవీ, జీఆర్పీ పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి రవీందర్ మాట్లాడుతూ ప్రతి నెల నార్కోటిక్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల కు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100, సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చందర్, ఎఫ్ ఆర్ ఓ సందీప్, నార్కోటిక్స్ డిఎస్పీ సైదులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్, టీజిన్ న్యాబ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక అభివృద్ధికి నైపుణ్యా శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

దామెర, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య తెలిపారు. గురువారం ల్యాదెల్ల గ్రామంలోని సాగునీటి పారుదల శాఖ కు సంబంధించిన భవనాలను వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో కలెక్టర్ అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు ఆసక్తి ఉన్న రంగాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో పాటు వారికి నైపుణ్యాభివృద్ధిని సాధించే విధంగా నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు



ఇరిగేషన్ కు చెందిన పాత భవనాలకు మరమ్మతు పనులతో పాటు తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, టాయిలెట్స్, విద్యుత్తు, లైటింగ్, పెయింటింగ్, తదితర పనులు పూర్తి చేసినట్లయితే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం తో పాటు చిన్న తరహా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయవచ్చునని పేర్కొన్నారు. మండలంలోని స్వయం సహాయక సంఘాలకు కావాల్సిన శిక్షణ, వనరులను సమకూర్చేందుకు పరిశీలించినట్లు తెలిపారు. వి- హబ్ ,



పరిశ్రమలు, ఐటి శాఖలతో ఒప్పందం చేసుకుని ఈ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంతో పాటు చిన్న తరహా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ కేంద్రాన్ని ప్రారంభించేందుకు అన్ని అవకాశాలను



పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను తయారు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ జనపనార ( జ్యూట్) సంచుల తయారీ, ఇతర జ్యూట్ ఉత్పత్తులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టేందుకు, మహిళలకు మిషన్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, బ్రాండింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కుట్లు అల్లికలు, మగ్గం, రెడీమేడ్ దుస్తుల తయారీ, కంప్యూటర్, తదితర అంశాలలో శిక్షణను ఇచ్చేందుకు ఈ శిక్షణ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో మేన శ్రీను, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి

### ప్రతి ఓటరును ఇంటి ఇంటికి వెల్లి కలవాలి

### నిరంతరం సమీక్ష కొనసాగాలి

### సమన్వయంతో పని చేయండి

### కో ఆర్డినేటర్ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



కమలాపూర్ ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య : ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని దానికి కో-ఆర్డినేటర్ లు సమిష్టిగా పని చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం గూడూరు లో నిర్వహించిన కో-ఆర్డినేటర్ రివ్యూ సమావేశానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఓటరును కలవాలని పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభించిన విధానాలు ఓటర్ల లోకి తీసుకెళ్లాలని కోరారు. స్థానికంగా అందరికీ అందుబాటులో ఉండే నరేందర్ రెడ్డినీ గెలిపిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. ప్రచారం చేసే సమయంలో వారి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి - రవీందర్,డైరెక్టర్లు కృష్ణమూర్తి,శివ కృష్ణ,సముద్రాల కృష్ణ,మిల్కూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బాలసాని రమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లం రాజీ రెడ్డి, మౌటం కుమారస్వామి,తడక శ్రీకాంత్,వాసల శ్రీనివాస్,వంశి చందర్ రావు, కాంగ్రెస్ గూడూరు గ్రామ అధ్యక్షుడు పాక రాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపాక మనీష్, పాక అనిల్, ఎర్రగోళ్ల అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.







### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి, ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన దుబ్బరి రేణుక బుధవారం అనారోగ్యంతో మరణించగా గురువారం మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల అకాల మరణంతో అనాథగా మిగిలిన చిన్నారి అర్చన కు తన ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటానని హామీ ఇచ్చారు రచన చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారడం బాధగా ఉంది అన్నారు ఇలాంటి పరిస్థితి మరెవరికి రాకూడదని తెలిపారు ఆయన వెంట ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, కోలా సంపత్, గారె వెంకటస్వామి,గారె వెంకన్న, గారె కుమార్, అయిత సంపత్, గారె బిక్షపతి, గారె ఐలోని,గారె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి



### బిఆర్ఎస్ యువజన విభాగం మండల నాయకులు ఎండి అక్రమ్

టేకుమట్ల ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న వ్యక్తిగత విమర్శలు సరైనవి కావని అట్టి వాఖ్యానాలను వెంటనే మానుకోవాలని బిఆర్ఎస్ యువజన విభాగం మండల నాయకుడు ఎండి అక్రమ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం టేకుమట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ యువజన విభాగం మండల నాయకుడు ఎండి అక్రమ్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా భూపాలపల్లి మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న వ్యక్తిగత విమర్శలను బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఎండి అక్రమ్ అన్నారు. బుధవారం చేసిన మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్ మాట్లాడిన తీరు, విమర్శలు, స్థాయిని మించి మాట్లాడమేనని, ఎవరి ద్వారా ఎవరు రాజకీయంగా ఎదిగినారో వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని, మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి రాజకీయ పరిజ్ఞానం లేని, పద్ధతి లేని నాయకుడు కాదని, ఆయన తన రాజకీయ ప్రస్థానంలో అనేక పదవులు చేపట్టిన వ్యక్తి అని, స్థాయిని మరిచి విమర్శించే నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని, అలాంటి విమర్శలు పునరావృతం అయితే రాబోయే రోజుల్లో ఎవరు పతనం అవుతారో ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు సంబంధించిన అభివృద్ధి గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటుపడాలి గాని, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలి కానీ, ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత దూషణలు,విమర్శలు మానుకోవాలని ఎండి అక్రమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ యువజన విభాగం మండల నాయకులు రెడ్డి రాజుల రాజు,బోండ్ల ప్రభాకర్, బందెల శ్రావణ్, గొల్లపల్లి జగదీష్ గౌడ్, సట్ల శ్రీధర్, శ్రీపతి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో బీసీ రిజర్వేషన్

# బిల్లు వెంటనే ప్రవేశపెట్టాలి



**మన ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే**

**పేద వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలి**

**స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి**

**మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి20,మేజర్ న్యూస్(సూర్య):కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ వెంటనే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్ చేశారు.గురువారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సాగు నీటి సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికలపై నాయకులతో చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండాఎగరాలని నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతోపాటు చట్టబద్ధత కల్పించడానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని వెల్లడించారు. షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం, ఏ రాజకీయ పార్టీ చేయని సాహసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ రెండు నిర్ణ యాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతా యని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని పోవడంలో కొంత వెనుకబడి ఉన్నామని అన్నారు. ఈ మధ్యకాలంలో పార్టీలో, ప్రభుత్వంలో ఉన్న కొంతమంది పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడడం ఫ్యాషన్ అయిపోయిందని విమర్శించారు. అలా మాట్లాడడం పార్టీకి గాని, మనకు గాని ఎంత మాత్రం మంచిది కాదని సూచించారు. అవి నీతి, అక్రమాలను ప్రోత్సహిస్తూ, పదవులను, పథకాలను అమ్ముకున్న వారు ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుతున్నారని, అలాంటి వారు చేసే దుష్ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని యువజన, సోషల్ మీడియా నాయకులకు సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడంతో పాటు కొంతమంది పనికిమాలిన వారు చేసే దుష్ప్రచారాలను సమర్ధవంతంగా తిప్పికొట్టే విధంగా సోషల్ మీడియా నాయకులు పనిచేయాలని తెలిపారు. మార్చి 15వ తేదీ లోపు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి మంజూరైన సుమారు 1000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, సుమారు 50 వేల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అందుకోసం ఇప్పటినుండే మండల స్థాయి నాయకులు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని అందుకు అనుగుణంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. పార్టీని, ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. అందుకు కొత్త, పాత అనే తేడా లేకుండా అందర్నీ కలుపుకొని పోవాలని పిలుపునిచ్చారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మన అందరి ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని, ఇందులో ఎలాంటి భేషజాలు, భేదాభిప్రాయాలు లేకుండా అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. త్వరలోనే యూత్ కాంగ్రెస్ నాయకులతో, మహిళా కాంగ్రెస్ నాయకులతో, సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ రెడ్డి,మాజీ పీసీసీ సభ్యుడు గంగారపు అమృత రావు,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు,మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి,మారపాక వసంత్,జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు,గుర్రం రాజు, పురుమాని రజాక్ యాదవ్,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని, భూక్యా సుధాకర్ నాయక్, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,బెలిదె వెంకన్న,బూర్ల శంకర్, సింగపురం వెంకటయ్యా, పోలేపెల్లి రంజిత్ రెడ్డి, నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి కి మద్దతుగా

## ఇంటింటి ప్రచారం



కమలాపూర్ ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మండలంలో జోరుగా సాగుతుంది. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు కార్యకర్తలు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి కి మద్దతుగా ఆయన కుమార్తె సుచిత్ర రెడ్డి మండల బీజేపీ నాయకులతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన సుచిత్ర రెడ్డి పట్టభద్రుల ఓటర్లను కలిసి బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా భీంపల్లి గ్రామానికి చెందిన పట్టభద్రుల ఓటరైన ఎలిగం రాజు కూతురు భార్గవి ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురైన విషయం స్థానిక నాయకులు సుచిత్ర రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సుచిత్ర రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుచిత్ర రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పట్టభద్రుల అభివృద్ధికి, విద్యావేత్తల హితాన్ని కాపాడేందుకు అంజిరెడ్డి విజయాన్ని సాధించాలన్నదే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్,తుమ్మ శోభన్ బాబు, ఏలిమి మహాజన్, భూపతి ప్రవీణ్, బండి కోటేశ్వర్, చేలిక శ్రీనివాస్, మోకిడి ప్రసాద్, పుస్కూరి రాంబాబు, చేరాల రాంబాబు, చేనుమల్ల సంజయ్ కుమార్, రావుల ఆకాష్, కడారి గణేష్, బుర్ర కుమారస్వామి, చిట్టి సుందరయ్యా, పిట్టల సతీష్, గుర్రం సురేష్, రంజిత్, తోట రాంప్రసాద్, విక్రమ్, కట్కూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు ఓటర్లు కాదు పాలకులు కావాలి

**బహుజనులారా ఏకంకండి**

**అగ్రవర్ణ కుల పార్టీల కుట్రలను తిప్పి కొట్టండి**

**బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్**



టేకుమట్ల ఫిబ్రవరి మేజర్ న్యూస్ సూర్య : బీసీలు ఓటర్లు గానే మిగిలిపోకుండా పాలకులుగా ఎదగాలని, బహుజనులారా ఏకంకండి, అగ్ర వర్ణ కుల పార్టీల కుట్రలని తిప్పి కొట్టండి అని బహుజన సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ టేకుమట్ల మండలంలో అధికార ప్రతిపక్ష పార్టీల బడా నాయకులు బిసి నాయకులను ఎగదోసి పావులుగా వాడుకొని ఈ అగ్రకుల పార్టీల నాయకులు కుట్రలను గమనించకుండా బీసీ నాయకులు ఒకపక్క తెలంగాణ వ్యాప్తంగా బీసీలు ఎస్సీ మైనార్టీలు ఏకమై అగ్రకుల పార్టీలకు బుద్ధి చెప్పి తెలంగాణలో బహుజన రాజ్యాధికారం కోసం ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలు ఎస్సీలు ఏకతాటి పైకి వస్తే మా పప్పులు ఉడకవని అనే భయంతో అగ్రకుల నాయకుల ఆడిస్తున్న ఆటలు బలి కావద్దని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చాకలి ఐలమ్మ దొడ్డి కొమురయ్య షేక్ బందగి ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీ అన్నగారిన ప్రజలను ఏకం చేసి పాపన్న గౌడ్ కలలుగన్న బహుజన రాజ్యం కోసం ఏకం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ బీసీలు ఓటర్లు కాదని పాలకులు కావాలని అగ్రకుల పార్టీల నాయకులను హెచ్చరించాడు.

# వేసవి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి

### పన్ను వసూళ్లను వేగవంతం చేయాలి

### పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం తగదు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య: వేసవి కార్యచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్≂ ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఈఈలు, ఏఈలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులతో తాగునీరు, ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్లు, పారిశుద్ధ్య నిర్వహణ, పన్ను వసూళ్లపై జూమ్ మీట్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎల్1, ఎల్2, ఎల్3 జాబితాలోని కుటుంబాల వివరాలను మరోసారి నిశితంగా పరిశీలించాలని, తుది జాబితాను ఈ నెల 28లోగా పూర్తిచేసి ఇవ్వాలని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు

#### వేసవి కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలి...

వచ్చే వేసవి కాలం దృష్ట్యా సాగు, తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, ఇందుకు సంబంధించి గ్రామాల వారీగా తాగునీటి కార్యాచరణ ప్రణాళికను ఈ నెల 28లోపు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. బోరు బావుల ఫ్లషింగ్, పైప్లైన్ మరమ్మతు పనులు, ఇతర నిర్వహణ పనులు ముందుగానే చేపట్టాలన్నారు. వేసవి ప్రభావం ప్రారంభమైందని, మార్చి, మే, జూన్ లలో భూగర్భ జలాలు అడుగంటి పోవడం వంటి అంశాల కారణంగా నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ప్రణాళికాబద్ధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని వార్డులలో, గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి తాగునీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీటి






వనరులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ట్యాంకుల్లో క్లోరినేషన్, బ్లీచింగ్ సక్రమంగా నిర్వహించాలన్నారు.అలాగే ఏడు రిజిస్టర్ లను తప్పని సరిగా నిర్వహించాలని, వాటిలో ముఖ్యంగా ఫిర్యాదుల రిజిస్టర్, క్లోరినేషన్ వివరాల రిజిస్టర్, తాగునీటి సరఫరా రిజిస్టర్, పైప్లైన్ లీకేజీల రిజిస్టర్, బ్లీచింగ్ నిల్వల రిజిస్టర్ లను సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. మండలాల వారీగా సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేయాలని, వచ్చే మూడు నెలలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

#### వంద శాతం పన్ను వసూళ్లు చేపట్టాలి..

జిల్లాలో పన్ను వసూళ్లు 83 శాతం పూర్తయిందని, మార్చి 1 కల్లా 90 శాతం, 5 కల్లా వంద శాతం పన్ను వసూళ్ల లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ప్రతి మూడు రోజులకోసారి మండలాల్లో అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని, పన్ను వసూళ్లలో వేగం పెంచాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు.

#### ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి...

మండలాల్లో సగటు ఉపాధి హామీ కూలీల సంఖ్యను మరింతగా పెంచాలని, ఉపాధి హామీతో పేదలకు జీవనోపాధి (వంద రోజుల) పని దినాలను కల్పించాలని, గ్రామీణంలో సమన్వయ సమావేశాలను నిర్వహించాలని సూచించారు.

#### మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి...

స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్లు, మూత్రశాలల పెండింగ్ పనులు, కొత్తగా మంజూరైన వాటి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు. అలాగే యాప్ లో చిత్రాలను, వివరాలను తప్పులు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని వివరించారు.

#### నర్సరీలలో మొక్కల పెంపకానికి విత్తనాలు వేయాలి...

నర్సరీలలో మొక్కల పెంపకం సంచుల్లో విత్తనాలు నాటాలని, వాటికి నీటిని అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.అలాగే నర్సరీల్లో ఉన్న మొక్కలు ఎండిపోకుండా నీరు పట్టాలని, అధికారులు నర్సరీలను సందర్శించి, తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి బుధవారం అంగన్వాడీ కేంద్రాన్ని, శుక్రవారం రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి, పర్యవేక్షించాలి ప్రతి బుధవారం అంగన్వాడీ కేంద్రాన్ని, శుక్రవారం రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి, పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల ఎత్తు, బరువు కొలతలను, కేంద్రంలో చిన్నారులకు అందించే ఆహారం గురించి పరిశీలించాలని, కిచెన్ గార్డెన్, ప్లాంటేషన్ వంటివి చేపట్టాలని, అలాగే రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థుల చదువు, ఆహార భద్రత, నాణ్యత ప్రమాణాలు, మెనూ ప్రకారం భోజన తయారీ లాంటి వివిధ అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అదే విధంగా పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల నుంచి చెత్త తొలగింపు నిత్యం సక్రమంగా జరగాలని, గ్రామాల్లో ఫాగింగ్ చేయించాలని, రోడ్లపై చెత్తచెదారం లేకుండా శుభ్రత చర్యలు చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని, సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు..జూమ్ మీట్ సమీక్షలో జెడ్పీ సీఈవో మాధురీ షా, జనగామ మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఘనపూర్ (స్టేషన్) మునిసిపల్ కమిషనర్ రవీందర్, డీపీఓ స్వరూప, ఈఈ హౌసింగ్ మాత్రు నాయక్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, ఈఈ మిషన్ భగీరథ (ఇంట్రా) శ్రీకాంత్, అడిషనల్ డీఆర్డీఏ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల



హనుమకొండ, ఫిబ్రవరి 20 ,మేజర్ న్యూస్ సూర్య: ఈనెల ఫిబ్రవరి 27న జరగనున్న మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డి కి మద్దతుగా గురువారం చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కో ఆర్డినేటర్ గా నియాకమైన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించుటకు కృషి చేయాలని మండలంలోని కాంగ్రెస్ పార్టీ





కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

# రైతులపై ఫారెస్ట్ అధికారులు దాడి చేయడం సరైంది కాదు

**40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములపై అధికారుల పెత్తనం ఏంటి**

**డిఎఫ్ఓ పద్ధతి మార్చుకోవాలి**

**భూపాలపల్లిలో హత్యా రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదు**

**నిందితులను కఠినంగా శిక్షించాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్: ఆజంనగర్ గ్రామంలో ఫారెస్ట్ అధికారులు రైతులపై దాడి చేయడం సరైంది కాదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు గురువారం భూపాలపల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూగత 40 ఏళ్లుగా సాగుచేసుకుంటున్న భూములపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఏంటని ప్రశ్నించారు ఆజంనగర్ లో 150 మంది ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది కలిసి 50 మంది రైతులను విచక్షణారహితంగా కొట్టి, స్పృహ తప్పేలా చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ, ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా వ్యవహరిస్తున్న భూపాలపల్లి డిఎఫ్ఓ తీరు మార్చుకోవాలన్నారు. అధికారులు తీరు మార్చుకొని రైతుల కొసం పనిచేయాలని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు అంతా ఉన్నది ప్రజల కోసమేనన్నారు ప్రశాంతంగా ఉన్న భూపాలపల్లిలో హత్య రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని 15వ వార్డు కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తి హత్య వెనుక దోషులు ఎంతటివారైనా శిక్షించాలని పోలీసులు సమగ్ర విచారణ చేయాలని..త్వరగా దోషులను గుర్తించి శిక్షపడేలా చూడాలని ఎమ్మెల్యే అన్నార ఏవైనా సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవడానికి అనేకమార్గాలు ఉన్నాయని ఇలా హత్యలు చేయడం సమస్యకు పరిష్కారం కాదని విచారణలో పూర్తి వాస్తవాలు బయటకు రాకపోతే ప్రభుత్వం నుండి సిబిసిఐడితో విచారణ చేయిస్తామని ఈ సందర్భంగా అన్నారు.

# తడి పొడి చెత్తను వేరుగా అందించడం పై అవగాహన కల్పించండి




**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**56 వ డివిజన్ లో స్వచ్ఛ సర్వేక్షన్- 2024 అవగాహన కార్యక్రమం**

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 20 ,మేజర్ న్యూస్ సూర్య: తడి పొడి చెత్తను వేరుగా అందించడం పై అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారంస్వచ్ఛ సర్వేక్షన్ –2024 అవగాహన కార్యక్రమంలో భాగంగా 56 వ డివిజన్ గోపాల్ పూర్ లో తడి పొడి చెత్తను వేరు చేసి అందించడం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన శానిటరీ సిబ్బందికి శిక్షణ తదితర అంశాల అవగాహన కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ ముఖ్య అతిథి గా హాజరై సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్





మాట్లాడుతూ సమగ్ర శానిటేషన్ నిర్వహణ లో భాగం గా తడి పొడి చెత్తను అందజేయడం, సేకరించడం పై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి చైతన్యం కలిగించాలన్నారు. తడి పొడి చెత్తను కలిపి అందించడం వల్ల కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్ లు వారి పరిధి లోగల నివాస గృహాల ప్రజలకు తడి చెత్త ద్వారా కంపోస్టు తయారీ విధానాన్ని వివరించి ప్రోత్సహించడం ద్వారా పరోక్షం గా డంప్ యార్డు లకు చేరే తడి చెత్త పరిమాణాన్ని తగ్గించ వచ్చునని కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ డా. రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, ఎంహెచ్ఓ డా. రాజేష్, టిఎంసి రమేష్ ,సూపర్వైజర్లు నరేందర్ ,భాస్కర్ , వావ్ ప్రతినిధి పవన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, ఆర్పీలు ,డి ఆర్ సి సి సెంటర్ల సిబ్బంది ఎస్ఎల్ఎఫ్ టిఎల్ఎఫ్ ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు

# గందరగోళంగా పంచాయతీరాజ్ సంఘటన్ సమావేశం

**సమావేశ స్థల మార్పు పై స్థానిక ఎమ్మెల్యే హస్తం ఉందని ఆరోపణ**

**కొమ్మాలలో జరిగే సమావేశం వరంగల్ కాంగ్రెస్ భవన్ కు మార్పు**

గీసుగొండ ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన విభాగాల్లో అనుబంధంగా ఉన్న రాజీవ్ గాంధీ పంచాయితీ రాజ్ సంఘటన్ సమావేశం కొమ్మాల విష్ణు ప్రియ గార్డెన్ లో రెండు రోజుల శిక్షణ,అవగాహన సదస్సు ఏర్పాటుకు సిద్ధపడగా సమావేశంకు అనుమతి లేదని పోలీసులు రద్దు చేయించారని, స్థానిక ఎమ్మెల్యే హస్తంబితోనే పోలీసులు సమావేశం అడ్డుకున్నట్లు వారు ఆరోపిస్తున్నారు.ఆర్ జి పి ఆర్ ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు.శిక్షణకు వచ్చిన కాంగ్రెస్ నాయకులను, ప్రజా ప్రతినిధులను పార్టీ నుండి సస్పెండ్ చేస్తానని బెదిరింపులకు పాల్పడటం సరైంది కాదన్నారు.ఈ సమావేశానికి ఇరు రాష్ట్రాలకు చెందిన ఆర్.జి.పి. ఆర్.ఎస్ ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ,ఆల్ ఇండియా వైస్ చైర్మన్,ఏఐసీసీ నుండి జిల్లా స్థాయి నాయకులు హాజరయ్యారని,కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి వచ్చిన నాయకులను బెదిరించడం పట్ల ఆర్.జి.పి.ఆర్.ఎస్ శ్రేణులు విచారం వ్యక్తం చేశారని,ఇలాంటి చర్యలవల్ల వర్గ విభేదాలు ఏర్పడతాయని ఆర్.జి.పి.ఆర్.ఎస్ శ్రేణులు పేర్కొన్నారు.కాగా కొమ్మాలలో జరిగే సమావేశం రద్దు చేసి వరంగల్ లోని కాంగ్రెస్ భవన్ లో ఏర్పాటు చేసినట్లు ఆర్.జి.పి.ఆర్.ఎస్ ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్ జి పి ఆర్ ఎస్ తెలంగాణ స్టేట్ చైర్మన్ రాచమల్ల





సిద్దేశ్వర్,ఆర్ జి పి ఆర్ ఎస్ నేషనల్ వైస్ చైర్మన్ కునాల్ బెనర్జీ, కిరణ్ ముర్గాబసవ్,సుభాష్ యాత్ర,ఇనాముల్ హసన్, ఆర్.జి.పి.ఆర.ఎస్ జిల్లా అధ్యక్షులు రడం భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా

## ఆర్యవైశ్యుల హర్షం



హసన్పర్తి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ (సూర్య). ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 48 సీట్లు సాధించి ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకుంది. తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బిజెపి ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది. ఈమె నియామకం పట్ల గురువారం హసన్పర్తి ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్యులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చారు. సీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చకిలం రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించి, గుర్తించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని.. దేశవ్యాప్తంగా ఆర్యవైశ్యులు స్థానిక సంస్థల్లో చట్టసభల్లో నిలుచుని తమ సత్తా చాటాలని, రాజకీయాల్లో తమకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెలగందుల భీష్మనాదం, జిల్లా ఉపాధ్యక్షుడు గౌరీశెట్టి కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి నాగమల్ల సుధీర్, మంచెన శ్యామ్ సుందర్, సంద్రు నాగేందర్, నాగమల్ల మాధవ శంకర్, పురవర్ధన్, కిరణ్, పున్నం, సంద్రు నటరాజ్, శ్రీధర్, సదాశివుడు, రాధ, జయశ్రీ, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# 57వ డివిజన్ లో బిజెపి పార్టీలోకి భారీగా చేరికలు



హసన్పర్తి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ (సూర్య). నగరంలోని 57వ డివిజన్ వికాస్ నగర్ లో గురువారం బిజెపి జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ మ్యాదర బోయిన మధు చంద్ర యాదవ్ ఆధ్వర్యంలో వికాస్ నగర్ రోడ్ నెంబర్ 17 లో అమ్మ భద్రకాళి ఫౌండేషన్ అధ్యక్షురాలు బోగోజు స్వరూప రాణితో సహా దాదాపు 100 మంది బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకురాలు రావు పద్మ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి లు మాట్లాడుతూ.. బిజెపి పార్టీలో మహిళలకు సమచిత స్థానం కల్పించపడుతుందని, మహిళలు రాజకీయంగా ఎదుగుదలకు బిజెపి తోడ్పడుతుందన్నారు. ఢిల్లీ సీఎం గా రేఖా గుప్త ను నియామంచడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ప్రతి కార్యకర్త బిజెపి పార్టీ ప్రతిష్టతకు నిరంతరము కృషి చేయాలన్నారు. అందుకోసం పార్టీ కార్యకర్తకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి 57 డివిజన్ అధ్యక్షుడు హనుమాన్ తిరుపతి రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి అల్లం మల్లికార్జున, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు బొంగు కనకలక్ష్మీ, బిజెపి జిల్లా గొర్రె పంపక దార్ల కన్వీనర్ ఎం. కనకయ్య యాదవ్, అభిమిత్రా, కొత్తపల్లి వెంకటరమణ, కొడారి దినేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు నేరెళ్ల ప్రశాంత్, గోలి రామచందర్, ఎల్లావుల రాజ్ కుమార్ యాదవ్, బండ భాగ్యలక్ష్మి, ఆరేల్లి అశోక్, నవజీవన్, పాల్గొని నూతనంగా జాయిన్ అయినా సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

# పీఏసీఎస్ ధన్నసరి సబ్ సెంటర్ ను సందర్శించిన వ్యవసాయ శాఖ అధికారులు





## డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే పరిశీలన.

కేసముద్రం,ఫిబ్రవరి 20: మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీర శ్రీనివాసరావు,కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తో కలిసి గురువారం పెనుగొండ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధనసరి సబ్ సెంటర్ ను సందర్శిం చారు. ఈ సందర్భంగా వారు పిఓఎస్ మిషన్, స్టాక్ రిజిస్టరు,ఎరువుల గోదామును తనిఖీ చేసి సెల్ పాయింట్ ఇన్చార్జి లకు పలు సలహాలు సూచనలు అందజేశారు. రైతు సోదరులు తమకు కావలసిన ఎరువులను , తమ ఆధార్ కార్డు ద్వారా ఈ పాస్ మిషన్ల ద్వారా మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు.రైతులు తమకు కావాల్సిన యూరియాను పంటకు కావలసిన మోతాదులో మాత్రమే వినియోగిం చాలని వారు సూచించా రు.అధిక మోతాదులో యూరియాని వినియో గించడం వలన, వరిలో అగ్గి తెగులుతోపాటు, సుడిదోమ ఎక్కువ అవకాశం ఉన్నదని, మొక్కజొన్న లో కూడా కత్తెర పురుగు, రసం పీల్చే పురుగుల ఉధృక్తి పెరిగే అవకాశం ఉన్నందున, మోతాదులో మాత్రమే వినియోగించుకోవాలని తెలిపారు.రైతులకు కావలసిన యూరియా ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, ప్రైవేటు డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నదని వారు తెలిపారు.

**డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన...**

అనంతరం పెనుగొండ గ్రామ శివారులో యాసంగిలో వ్యవసాయ విస్తరణ అధికారులు చేసే డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వేను మానుకోట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న తో కలిసి పరిశీలించారు.రైతు సోదరులు యాసంగి సీజన్లో పండించిన వరి, మొక్కజొన్న, ఇతర పంటల వివరాలను తప్పనిసరిగా ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులచే డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే ద్వారా పంట నమోదు చేయించుకోవడం వలన, వారు పంట ఉత్పత్తులను అమ్ముకునే సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూ బాద్ డివిజన్ సాంకేతిక వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి పెనుగొండ సాయి చరణ్ ,రైతులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు ప్రభుత్వ భూమిని కాపాడండి





## ఎల్లాపూర్ గ్రామ ప్రజల గోడు

హసన్పర్తి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ (సూర్య).గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ 65 డివిజన్ పరిధి లోని ఎల్లాపూర్ గ్రామం లో ప్రభుత్వ భూములు కబ్జా కు గురవకూడ చూడాలని గ్రామా ప్రజలు గురువారం ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. ఎల్లాపూర్ గ్రామం లో సర్వేనంబర్ 316లో సుమారు 4.15 గుంటల భూమిని 1981 లో అప్పటి సర్పంచ్ చంద్ర రెడ్డి గ్రామా పంచాయితీ అవసరాల కోసం అని కొనుగోలు చేసినారు. అట్టి భూమి లో అప్పుడు ప్రజల అవసర కోసం సంత ఏర్పాటు చేయడం జరిగింది. కాలక్రమేణా సంత ఆగిపోయింది. 1988 సంవత్సరంలో అప్పటి సర్పంచ్ అయినటువంటి గోలి రామకృష్ణ రెడ్డి, అప్పటి మంత్రి రంగారావు సహకారం తో ఎల్లాపూర్ గ్రామానికి పశువుల దవాఖాన కోసం అంగడి భూమి లో నుండి కొంత భూమిని అప్పటి పాలక వర్గం తీర్మానం చేసి కొంత స్థలాన్ని దవాఖాన కోసం కేటాయించడం జరిగింది. అందులో ప్రజల అవసరాలకోసం మంచినీటి భావి కూడా తవ్వించడం జరిగింది . తదుపరి రంగారావు సహకారంతో గ్రామా విద్యార్థులు ఉన్నత చదువుల కోసం హసన్ పర్తి గ్రామానికి వెళ్లి చదువుకుంటున్నారు అని గ్రహించి ఎల్లాపూర్ కు ఉన్నత పాఠశాలను మంజూరు చేశారు. అందుకు గాను అట స్థలం కోసం ఇందులోనుండి కొంత భూమి కేటాయించడం జరిగింది. అన్ని రెవెన్యూ రికార్డు లలో కూడా జీప్ అంగడి భూమి అని నమోదు జరిగింది. కాలక్రమేణా ధరణి గ్రామా ప్రజల పాలిట శాపంగా మారింది. ధరణి లో పాతవారు పట్టకు రావడంతో కబ్జారులకు పాలిట వరంల మారింది. ఇందుకుగాను అధికారులు లంచాలకు కకృతి పడి కొత్త పాసు బూకులు వారికీ జారీ చేయడం జరిగింది. ఇట్టి విషయమై పలు మార్లు అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఇది ఇలాఉండగా ప్రభుత్వ భూములు కాపాడవలసిన రెవెన్యూ అధికారులు ఇట్టి భూమిని నాలా కాన్వార్శిన్ చేయడం ఎంత వరకు సబబు అని గ్రామా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలా అక్రమ సంపాదన కోసం ఎంతటి పని చేయడానికి ఐనా వెనుకాడని అధికారిని తక్షణం చట్టరీత్య చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసి అక్రమంగా జారీ చేసిన బుక్కులు రద్దుకు చేసి భూమిని ప్రభుత్వ అవసరాలకు వాడుకోవాలని గ్రామా ప్రజలు కోరారు. కలెక్టర్ స్పందించకుంటే తహసిల్దార్, ఆర్ డి ఓ కార్యాలయం ముట్టడి చేస్తాం అని గ్రామా ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి20 మేజర్ న్యూస్ (సూర్య) ఏనుమాముల సాయి గణేష్ కాలనీ కి చెందిన కుసుమ దేవరాజ్ 24 సంవత్సరాలు, పని మానేసి ఇంటి వద్దనే ఉంటూ మద్యానికి బానిసై,జీవితం పై విరక్తి చెంది గురువారం అర్ధరాత్రి సుమారు 12:50 గంటలకు,అందరూ నిద్రిస్తున్న సమయంలో బాత్రూమ్ లోని దూలానికి చీర తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇట్టి విషయంలో ఏనుమాముల పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు ఇన్స్పెక్టర్ ఏ . రాఘవేందర్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి విజేతగా వినయ్ టీం



డోర్నకల్ ఫిబ్రవరి 20: మేజర్ న్యూస్ (సూర్య)రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ ఫుట్ బాల్ టోర్నమెంట్ బెల్లంపల్లిలో జరిగింది.ఈ పోటీలకు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ప్రాంతవాసి జల్లి.వినయ్ కుమార్ టీం వివిధ జట్లపై గెలుపొంది రాష్ట్రస్థాయి విజేతగా నిలిచారు.అలాగే టోర్నమెంట్ బెస్ట్ డిఫెండర్ అవార్డు దక్కించుకున్నారు. వినయ్ కుమార్ గతంలో జాతీయస్థాయిలో ఆడిన అనుభవం ఉంది.దీంతో రాష్ట్రంలో డోర్నకల్ పేరు,ప్రతిష్టలు ఇమిడింపజేసిన వినయ్ కుమార్ కు అభినందనలు వెల్లువలా పోటెత్తుతున్నాయి

### గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న భీమదేవరపల్లి ట్రస్మా

### యాదగిరి శేఖర్ రావును గెలిపించాలంటూ ప్రచారం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 20(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ రికగ్నైస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెన్స్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కొత్తకొండ, ముస్తఫాపూర్, వీరభద్రనగర్, గొల్లపల్లి గ్రామాలలో భీమదేవరపల్లి ట్రస్మా ఆధ్వర్యంలో పట్టభద్రులను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. యాదగిరి శేఖర్ రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో ట్రస్మా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, హనుమకొండ డివిజన్ కన్వీనర్స్ చెప్యాల గోపాల్ రెడ్డి, పెగడపల్లి రమేష్, భీమదేవరపల్లి మండల ఎమ్మెల్సీ ఇన్చార్జికో కన్వీనర్ అచ్చ అశోక్ పాల్గొన్నారు.

### కార్మికుడి అంత్యక్రియల్లో బిఎన్ఆర్ కెఎస్ నాయకులు



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి20 మేజర్ న్యూస్ (సూర్య)భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా మాజి అధ్యక్షుడు రాం రాజయ్య అనారోగ్యం కారణంగా మరణించారు. కార్మికుని మరణవార్తను ఇతర కార్మిక నాయకుల సమాచారంతో తెలుసుకున్న సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న,రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ జిల్లా ఇన్చార్జి వేములకొండ సంపత్ వెంటనే మృతుడి స్వగ్రామానికి చేరుకొని మృతుడి పార్థివదేహానికి పూలమాల వేసి సంతాపం తెలియజేశారు.అనంతరం ఐలన్న,సంపత్ తో కలిసి బారి సంఖ్యలో రాష్ట్ర,జిల్లా కార్మిక నాయకులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన చేసిన సహచరున్ని కోల్పోవడం బాధాకరం అన్నారు.మృతుడు కుటుంబానికి బిఎన్అర్ కెఎస్ ఎల్లా వేళలా అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంకెర్ల కుమారస్వామి రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర నాయకుడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు







### శివపార్వతుల కల్యాణానికి పట్టు వస్త్రాలు

### సమర్పించిన ఎర్రబెల్లిదంపతులు

నెల్లికుదురు ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలో గత మూడు రోజులుగాశ్రీ భూనీళసమేతవెంకటేశ్వర స్వామిషష్టమ బ్రహ్మోత్సవ వేడుకలనుఅంగరంగ వైభవంగాఎర్రబెల్లి సతీష్ రావు రజినిదంపతుల చేతుల మీదుగానిర్వహించారు.గురువారం బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీవారు,అమ్మవార్లను ఎర్రబెల్లి గూడెం పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకవచ్చి,కళ్యాణంలోసతీష్ రావురజిని దంపతులుఆలయ ధర్మకర్తలు పొనుగోటి రామ్మోహన్ రావుసరస్వతి దంపతులుప్రత్యేక పూజలు నిర్వహించి,గ్రామ సభ్యులందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు.అనంతరం సతీష్ రావు దంపతులు మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగాస్వామివారి బ్రహ్మోత్సవాలు ఎటువంటి ఆటంకం లేకుండాఅంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నామనిఅన్నారు.ఆ స్వామి వారి కృప గ్రామస్తులు అందరిపైఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోపురోహితులు కే అనంతచార్య,కే వెంకటరమణ చార్యులు,కే సాయి శర్మ,భక్త మండలి సభ్యులుబాలకృష్ణ,గజ్జి మురళి,ముఖేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 30 సంవత్సరాలు పైబడిన వారికి ఆరోగ్య పరిక్షలు



### కేంద్ర,రాష్ట్ర ఆదేశాల ను పాటించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి సాంబశివరావు



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి20 మేజర్ న్యూస్ (సూర్య) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో కలెక్టర్, వరంగల్ జిల్లా మెజిస్ట్రేట్ ల అనుమతి తో వరంగల్ జిల్లాలో 30 సంవత్సరాల పైబడిన వారికి గురువారం నుండి మార్చి 31 వరకు సంక్రమిత,అసంక్రమిత వ్యాధులకు స్క్రీనింగ్ చేసి, వ్యాధి నిర్ధారణ చేసి తగు చికిత్సలు అందించాలని డాక్టర్ బి సాంబశివరావు ఆదేశించారు.గురువారం హైపర్ టెన్షన్ కొరకు 3982 స్క్రీనింగ్ చేయగా 20 మందికి వ్యాధి నిర్ధారణ అయినట్లు తెలిపారు.3701 మందికి మదిమేహం కొరకు స్క్రీనింగ్ చేయగా 14 మందికి వ్యాధి నిర్ధారణ అయినట్లు తెలిపారు.అలాగే క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు కూడా పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు.ఈ ప్రక్రియ మార్చి 31 వరకు జరుగనున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపారు.వరంగల్ జిల్లాలో 100 శాతం పూర్తి చేయడానికి ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు,పల్లె దావకాన వైద్యాధికారులు,పట్టణ దావకాన వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్ ఈ కార్యక్రమం పై పర్యవేక్షణ చేస్తూ జిల్లాలో 30 సంవత్సరాల పైబడిన వారి అందరిని స్క్రీనింగ్ చేయాలన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా పరీక్షలు చేసుకొని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరారు.ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్,ఎన్సిడి కో ఆర్డినేటర్ ప్రకాష్ రెడ్డి ఈ కార్యక్రమం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

# మండల పార్టీ అధ్యక్షున్ని పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



తొర్రూర్ ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గ దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నల్ల శ్రీరామ్, అనారోగ్యంతో, హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, గురువారం నిమ్స్ హాస్పిటల్ కి చేరుకొని ఆయనను పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. శ్రీరాములు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే మెడికల్ సలహాలు తీసుకోవాలని సూచించారు. అనారోగ్య సమయంలో మనోధైర్యం ఎంతో ముఖ్యం అని, కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ సహచరులు మద్దతుగా ఉండాలని వారు పేర్కొన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి కష్టం వచ్చినా వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆమె తెలిపారు.

# మహా కుంభమేళాలో వద్దిరాజు దంపతులు



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి20 మేజర్ న్యూస్ (సూర్య)మహా కుంభమేళ ప్రయాగ రాజ్ వద్ద త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విజయలక్ష్మి దంపతులు.మహా కుంభమేళ 144 సంవత్సరాలకు ఒక్కసారి జరుగుతుందని అన్నారు.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గంగా,యమున, సరస్వతి (అంతర్వాహిని)నదులు కలవడాన్ని త్రివేణి సంగమం అంటారు.ఇక్కడ మహా కుంభమేళ సందర్భంగా ఈ సంగమంలో స్నానం చేయడం పరమ పవిత్రమైనదని, పూర్వజన్మ సుకృతమని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు గురువారం భక్తి ప్రపత్తులతో పుణ్య స్నానమాచరించి గంగమ్మ తల్లికి పసుపు,కుంకుమ సమర్పించారు.

# వరంగల్ పోచంమైదాన్ లో దారుణం






## భార్య పై భర్త కత్తి తో దాడి
## అడ్డువచ్చిన అత్త మామను నరికిన అల్లుడు
## క్షతగాత్రులను ఎంజిఎం తరలించిన స్థానికులు

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి20 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ నగరం పోచంమైదన్ వాసవి కాలనీ ప్రాంతంలో భార్యను కత్తి తో దాడి చేసిన భర్త.కన్న బిడ్డను కాపాడుకోవడానికి అడ్డువచ్చిన అత్తమామల ను సైతం నరికిన అల్లుడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వాసవి కాలనీ రత్న హెూటల్ ఎదురుగా భారతి డిగ్రీ కళాశాల లైన్లో నివాసం ఉంటున్న జన్ను బాబు ఫ్యామిలీ.కొన్ని సంవత్సరాల క్రితం జన్ను బాబు కుమార్తె పల్లవి ఉర్సు ప్రాంతానికి చెందిన కోట చంద్రశేఖర్ తో ప్రేమ వివాహం చేసుకున్నట్లు సమాచారం.కొన్ని రోజులు ఇద్దరు బాగానే కలిసి ఉన్నట్టు స్థానికులు తెలిపారు.గత ఏడాది కాలంగా వారిరువురి మధ్య గొడవలు జరుగుతున్నాయని తెలిపారు.ఏడాది క్రితం గొడవల వలన పల్లవి తన తల్లి గారింటి దగ్గరనే ఉంటుందని తెలిపారు.ఇన్ని రోజులు దూరంగా ఉంటున్న అల్లుడు చంద్రశేఖర్ గురువారం సాయంత్రం ఇంటికి వచ్చి ముందు గా భార్య పై కత్తి తో దాడి చేయడం జరిగిందని,బిడ్డను కాపాడుకోవడానికి అడ్డువచ్చిన అత్త,మామ లను కత్తితో దాడి చేసినట్టు స్థానికులు చెబుతున్నారు.బార్య పల్లవి (22),మామ బాబు(55) పరిస్థితి విషమం.క్షతగాత్రులను ఎంజిఎం ఆసుపత్రి కి తరలించిన స్థానికులు. సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్న స్థానిక పోలీసులు.ఇంక వివరాలు తెలియాల్సి ఉంది.

# కేసముద్రం లో విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు





కేసముద్రం,ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల కేంద్రంలో గురువారం విద్యుత్ శాఖ డీఈ విజయ్ కుమార్ సబ్ డివిజన్ రివ్యూ అనంతరం వినియో గదారుల అవగాహన సదస్సు లో పలు సూచనలు ఇచ్చారు. విద్యుత్ వల్ల జరిగే ప్రమాదాల గురించి విజయ్ కుమార్ వివరిస్తూ తడి చేతులతో మోటార్ స్టాటర్ ఆన్ చేయుట, బట్టలు అరవేయుటకు జే ఈ వైర్ (ఇనుప ) వాడకుండా ప్లాస్టిక్ తాడు వాడాలని సూచించడంతో పాటు వాటిని ఏ విధంగా నియంత్రించవచ్చునో వివరించారు.విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగించడం వలన 15 శాతం విద్యుత్తు ఆదా అవుతుందని తెలిపారు. ఆటోమేటిక్ స్టార్టర్లు వాడటం వలన ట్రాన్స్ఫా ర్మర్ల మీద ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. విద్యుత్ సంబంధించిన పలు సమస్యలను రైతులను అడిగి తెలుసుకొని మిడిల్ పోల్స్, ఓవర్ లోడ్ ట్రాన్స్ఫర్మర్స్ వాటిని వెంటనే పరిష్కరి స్తామని తెలిపారు. రైతులు విధ్యుత్ ను వినియోగించు కోవాలి తప్ప దుర్వి నియోగం చేయకూడదని తెలిపారు. రైతులకు ప్రభుత్వం వ్యవసాయ క్షేత్రానికి ఒకరోజుకు సుమారు 300 రూపాయల విద్యుత్తును ఉచితంగా అందిస్తుందని తెలిపారు. మోటార్లకు, స్టార్టర్లకు ఎర్త్ ఏ విధంగా ఇవ్వాలనే విషయంపై సైతం డిఈ విజయ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజు, సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బంది, వినియోగ దారులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకుచెల్లించాల్సిన బకాయిలపై సీలింగ్ విధించడం సరికాదు






కేసముద్రం,ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వం ప్రతి నెల ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు వెయ్యి కోట్లు ఉంటుందని,కాని రూ.300 కోట్ల కంటే ఎక్కువ ఇవ్వరాదని సీలింగ్ విధిస్తూ ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేయడం సరికాదని, తక్షణమే సీలింగ్ ఎత్తివేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు డిమాండ్ చేశారు.గురు వారం కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు సురేందర్, యూపీఎస్ ఆర్పనపల్లి పాఠశాలలో ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు మధ్యాహ్న భోజన సమయంలో నిరసన వ్యక్తం చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయుల కష్టార్జితాన్ని సకాలంలో ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సమంజసమా ..? అని ప్రశ్నించారు.డిఏలు , పిఆర్సీ ఇంకా పెండింగ్ లో ఉన్నాగాని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకున్న ఉద్యోగ వర్గాలకు కనీసం వారి సొమ్ము వారికి ఇవ్వడానికి కూడా సీలింగ్ విధించడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి నెలకు 300 రూపాయల కోట్ల రూపాయల సీలింగ్ ఎత్తివేసి పూర్తిస్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్, నాగరాజు, నరసింహ స్వామి,సురేష్ కుమార్ , రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులు బిసిలకు మద్దతు తెలుపాలి

### బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలనే ముఖ్యమంత్రి నిర్ణయం హర్షనీయం

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి20 మేజర్ న్యూస్ (సూర్య)రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు రాష్ట్రం నుండి రాజకీయ పార్టీల, బిసి సంఘాల ప్రతినిధుల తో కూడిన అఖిలపక్షాన్ని మార్చి 10న ఢిల్లీకి తీసుకెళ్లాలని నిర్ణయించడం మంచి విషయామని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు హర్షం వ్యక్తం చేశారు.మార్చి ఐదు లోపు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న శాసనసభ సమావేశాలలో జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల తోపాటు, బీసీలకు విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసి కేంద్రప్రభుత్వానికి పంపించాలన్నారు.బిసి రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించి రాజ్యాంగం లోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకై ఒత్తిడి తెచ్చేందుకు అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడి వారందరి మద్దతును సహకారాన్ని తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో అన్ని జాతీయ మరియు ప్రాంతీయ పార్టీల, బీసీల డిమాండ్స్ కు మద్దతు తెలిపి సహకరించాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.బీసీల రిజర్వేషన్ల, ఇతర న్యాయమైన డిమాండ్ల విషయంలో సానుకూలంగా స్పందించక కుంటి సాకులతో బీసీలకు ద్రోహంచేయ తలపెడితే ఆ పార్టీలు తెలంగాణలో మనుగడ కోల్పోతాయని బతికి బట్ట కట్టలేవని ఆయన హెచ్చరించారు.

## పూడిక తీస్తుండగా కూలిన క్రేన్

### ఒకరు మృతి.. మరొకరి పరిస్థితి విషమం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 20(మేజర్ న్యూస్ సూర్య):వ్యవసాయ బావిలో పూడిక తీస్తుండగా క్రేన్ తో పాటు బావిలో పడి ఒకరు మృతి చెందగా, ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఏడు మేకల సంపత్ తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న బావిలో పూడిక తీసేందుకు క్రేన్, కూలీలను మాట్లాడారు. ఇదే గ్రామానికి చెందిన వేల్పుల వెంకటయ్య, నల్లగొండ జిల్లా మర్రిగూడెం మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన గండికోట ఎల్లయ్య (70), అతని కుమారుడు వెంకటేష్ ముగ్గురు కలిసి బావిలోకి దిగారు. ఎల్లయ్య బావిలో నుండి పైకి వస్తున్న క్రమంలో క్రేన్ అకస్మాత్తుగా కూలి బావిలో పడడంతో ఎల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను బయటకు తీసి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వేల్పుల వెంకటయ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు. బావి తవ్వేటప్పుడు భూ యజమాని ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదని, అందుకే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# ప్రాక్టీసింగ్ విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించిన నార్కోటిక్స్ సిఐ రవీందర్




హనుమకొండ , ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ సూర్య, తెలంగాణ నార్కోటిక్స్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో గురువారం హన్మకొండలోని లష్కర్ బజార్ ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ లో ఉదయం ప్రార్థన సమయం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సుమారు 1000 మంది విద్యార్థులు ప్రార్థనలో పాల్గొనగా ధూమపానం, మద్యం, డ్రగ్స్పై అవగాహన కల్పించారు.వరంగల్ నార్కోటిక్స్ ఎన్ ఫోర్స్ మెంట్ వింగ్ ఇన్ స్పెక్టర్ బి.రవీందర్, సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్ ఐ) సాయిలు, ఇతర సిబ్బంది విద్యార్థులకు ప్రాక్టికల్ గా కసరత్తులు చేసి చూపించారు. 'నో స్మోకింగ్, నో ఆల్కహాల్, నో డ్రగ్స్' అంటూ నినాదాలు చేశారు.సిఐ రవీందర్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో డ్రగ్స్ పొగ తాగడం లేదా పాఠశాల ఆవరణలో అక్రమంగా గంజాయి అమ్మడం వంటివి జరిగితే తమకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులతో ప్రమాణం చేయించారు.గంజాయి అక్రమ విక్రయాలపై విద్యార్థులు పోలీసులకు లేదా పాఠశాల సిబ్బందికి తెలియజేయాలని సూచించారు.అలాంటివారి పై మేము పిర్యాదు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఎటువంటి పరిస్థితుల్లోనైనా వారిని అదుపులోకి తీసుకుంటాము అని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలను, పాఠశాల విద్యార్థులను డ్రగ్స్కు దూరంగా ఉంచాలి.తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీరియస్గా చర్యలు తీసుకుంటోందని రవీందర్ అన్నారు.వరంగల్ నార్కోటిక్స్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ దాని కోసం కృషి చేస్తోందని అదేవిధంగా, మాదక ద్రవ్యాల వాడకాన్ని నివారించేందుకు మరియు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మేము కింది స్థాయి నుండి అవగాహన కల్పిస్తున్నాము. విద్యార్థులు డ్రగ్స్కు దూరంగా ఉండి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు.పాఠశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక పోస్టర్లను ప్రభుత్వ హైస్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ జగన్నాథం, చిన్నారులు విడుదల చేశారు. పోస్టర్లు గోడలపై ప్రదర్శించాలని పిల్లలకు సహాయం చేస్తుందని అన్నారు.

# పీవీ స్వగ్రామాన్ని సందర్శించిన మాల్దీవుల బృందం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 20(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మాల్దీవుల బృందం పర్యటన మూడవరోజు కొనసాగింది. పర్యటనలో భాగంగా గురువారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగర గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేస్తున్న పీవీ స్మృతి వనాన్ని, ప్రభుత్వ ఉన్నతశ్రేణి ఆస్పత్రిని పరిశీలించారు. ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను గూర్చి వైద్యులు రెహమాన్, రుబీనా, రాజశేఖర్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాల ను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థినులకు కల్పించిన మౌలిక సదుపాయాలను, విద్యా బోధన, వసతులను, మెనూ తదితర విషయాలను ప్రిన్సిపల్ ఆఫ్రిన్ సుల్తానా ను అడిగి తెలుసుకున్నారు. గురువారంతో మాల్దీవ్ ప్రజా ప్రతినిధుల బృందం పర్యటన మండలంలో పూర్తయిందని ఎంపీడీవో వీరేశం తెలిపారు. ఇందులో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఏపీవో కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి వినయ్, మాల్దీవుల ట్రేట్నర్ హుస్సేన్ వాది, ఎన్ ఐ ఆర్ డి కోఆర్డినేటర్ అరుణ్ రాజ్, అడ్మిన్ ఆఫీసర్ ఈమా తదితరులు ఉన్నారు.

# భారత పార్లమెంట్ పిత ఇంద్రజిత్తు గుప్తా



## సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

హనుమకొండ , ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ సూర్య, భారత పార్లమెంట్ పిత ఇంద్రజిత్ గుప్తా అని హనుమకొండసిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. గురువారం సిపిఐ జాతీయ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి కామ్రేడ్ఇంద్రజిత్ గుప్తా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కర్రె బిక్షపతి మాట్లాడుతూ భారత రాజకీయాల్లో అందవేసిన చేయి,సమ సమాజ స్థాపన కోసం పరితపించిన మహానేత గుప్తా అని, కార్మిక నేతగా అంతరాలేని సమాజం కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా భారత లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడు కోసం భారత పార్లమెంటులో 11 సార్లు ఎంపీగా గెలిచి భారత హోం శాఖ మంత్రిగా కొనసాగి తన జీవితాన్ని త్యాగం చేసిన మహానేత మచ్చలేని మహా నాయకుడు అన్నారు. ఆయన సేవలు ఈ దేశానికి అందించి రాజకీయాలకు అతీతంగా హుందాతనంగా భారత రాజకీయాల్లో ముందుండి పోరాడిన ఇంద్రజిత్తు గుప్తా లేని లోటు సిపిఐ కి, భారత ప్రజలకు తీరని లోటు అని, వారి ఆశయ సాధన కోసం ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఇంద్రజిత్ గుప్తా ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొట్టెపాక రవి, కండె నరసయ్య, బత్తిని సదానందం, దామెర సుదర్శన్, ఏదునూరి వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.